# టేక్ ఇట్ ఈజీ

–దూపాటి శేషుకుమారాచార్యులు, Sarapaka, A.P.

'ఏమిటీ కథకు హెడ్డింగ్ పెట్టడం మరీను మరీ ఇ.టి.వి. లవి చూసి మరీ' అంది మా ఆవిడ చాలా కోపంగా 'మరీను' అన్నది. ఆవిడ ఊతపదం ప్రతిమాటకు ముందు చేరుస్తుంటుంది.

'ఏం లేదు ఏవిషయమైనా టేకిట్ ఈజీగ తీసుకోమన్నాడు మా గురువు' అన్నాను నవ్వుతూ!

'అసలు విషయం చెప్పి ఏడ్వండి' అంది మా ఆవిడ మరీ కోపంగా మూతి వంకరగా తిప్పుతూ. కోపంలో చాలా అందంగా ఉంటుంది.

'ఆ ఏంలేదు మరీను, మా బాసును ఫ్యామిలీతో సండే డిన్నరుకు పిలిచానుగా' అన్నాను బ్రహ్మానందంగా పోజుపెడ్తూ.

'పిలిచారా! మరీనూ ఎందుకు పిల్వరూ చేసి చచ్చేదాన్ని నేనొకదాన్ని ఉన్నానుగా' అన్నది మరీ కోపంగా. ముక్కు చీదడం తప్ప మిగిలిన కార్యక్రమం చేసింది.

అసలు నా గురించి, మా ఆవిడ గురించి చెప్పనే లేదు కదా! నేను భద్రాచలం కోఆపరేటివ్ బ్యాంకులో సూపరవైజరుగా 18 సం. ల బట్టి చేస్తున్నాను. నా పేరు శేషు. ఇకపోతే మా ఆవిడ గురించి చాలా రహస్యంగా చెప్తాను. విన్నదంటే ఆరోజు నాకు ఫుడ్ నిల్ అంతేకాదు ఆస్థి నష్టం కూడా! అంటే అదేనండి గిన్నెలు, చెంబులకు సొట్టలు వీలుంటే నా తలపైకూడ ఒకటో రెండో బొప్పిలు కూడా ఉంటాయి. అందుకే సీక్రెటు.

మా ఆవిడ పేరు దేవకి. మనస్సు మాత్రం వెన్నకన్న చల్లగా వుంటుంది. కానికోపంలో భద్రకాళి కూడ పని చేయలేదంటే ఇక ఆలోచించండి. చచ్చాను ఇదంతా మా ఆవిడకు మీరు చెప్తారేమో! సారీ చెప్పకండి కీప్ ఇట్ సీక్రెట్.

'సరే తప్పదు కదా!' అని ఒప్పించడానికి ముగ్రాండ్ ఫాదర్ దిగి వచ్చినంత పనయింది.

'నాదో రిక్వెస్టు' అన్నాను నేలకేసి చూస్తూ కళ్ళల్లోకి సూటిగా చూడలేక. ఎందుకంటే తర్వాత వచ్చే రిజల్టు తెల్సు కాబట్టు.

'ఏమిటీ?'అంది గద్దించినట్లుగా.

'ఆ ఏం లేదు కొంచెం శాంతం వహించాలి' అన్నాను.

'అంటే నాకు కోపం ఎక్కువని మిమ్మల్ని బాధ పెడ్తున్న రాక్షసినని చాటి చెప్పడమే మీ ధ్యేయమా?' అంది చిందులు త్రొక్కుతూ.

'సారీ అలా అని కాదు నా అభిప్రాయం. కొంచెం బాసు ఉన్నారు కదా అని ఏమన్నా అన్నా కాని టేకిట్ ఈజీ డోంట్ టేకిట్ సీరియస్' అన్నాను.

'ఒకే! కాని మరీను ఓ కండిషన్' అంది. 'ఊరుకున్నాను కదా అని మరీ రెచ్చి పోయి ఇష్టం వచ్చినట్లు అంటే మాత్రం ఊరుకోను. మూడు తప్పుల వరకే కన్సెషన్' అంది గోముగా నా బుగ్గపై చిటిక వేస్తూ శిశుపాలుని వంద తప్పులు కాస్తనన్న ప్రామిస్ చేసిన గోపాలకృష్ణుడు లాగ.

అసలే ఆడవాళ్ళు కోపం వస్తే రౌద్రరూపం దాల్చి చండిక, దుర్గలై పోతారు. అదే ప్రేమ ఒలకపోయడంతో అమ్మో నేను వర్ణించను, ఎందుకంటే ఇప్పటికే ఆడవాళ్ళకు నాపై కోపం వచ్చి వుంటుంది. నన్నొక రోజు మా ఫ్రెండ్ అడిగాడు నీవు ఇలాంటి కథలు వ్రాస్తున్నావు నీవు నటించే డ్రామాలలో కూడ గయ్యాళి భార్యకు సౌమ్య భర్త పాత్రలు వేస్తున్నావు నిజ జీవితంలో కూడ ఈ సమస్య వస్తే ఎలా పరిష్కరిస్తావని. దానికి ఎలాంటి సమస్యనైన ఈజీగా తీసుకొంటాను కాని సీరియస్‌గా తీసుకోను అన్నాను. కాని వాడన్నట్లు అపర దుర్గే దొరికింది.

సన్‌డే కోసం ఎదురు చూస్తున్న మాకు ఆదివారం రానే వచ్చింది. ఉదయం 7గం.కల్లా వచ్చేసాడు మా బాసు, వాళ్ళావిడ దుర్గ, ఇద్దరు పిల్లలు. తలుపు టకటక శబ్దం అయ్యింది. నేనింకా మంచం దిగ లేదు, సన్‌డే కదా! మా ఆవిడ తలుపు తీసింది.

'రండన్నయ్యగారూ కూర్చోండి' అంది మా ఆవిడ.

'లేవలేదా వీడు అంతేనమ్మా ఒఠ్ఠి సోమరిపోతు' అన్నాడు బాసు.

అసలు మా బాసు గురించి కూడ నాల్గు ముక్కలు చెప్పాలి మీకు. ఆయన పేరు పరమేశ్వరరావు. ఆయన స్వస్థలం రాజమండ్రి. ఇకపోతే వాళ్ళావిడ దుర్గ, ఆవిడది రాజమండ్రి. ఇక పిల్లలు నిమ్ము, జిమ్ములు. అవి సినిమాలు చూసి ముద్దుగా పిలుచుకొనే ముద్దు పేర్లు. వాళ్ళు పిల్లలు కాదండి, అల్లరిలో తోక లేని కోతులు. వస్తువులు పాడు చేయడంలో అందె వేసిన చేయి. వాటిని పాడు చేయడంలో తరతమ బేధాలు చూపరు. మా బాసును ఎవరన్నా డిన్నరుకు పిలిస్తే చాలు ఉదయం కాఫీ, టిఫిన్ల దగ్గర నుండి సాయంత్రం కాఫీ, టిఫిన్లు ముగించుకొని వెళ్ళడం అలాంటి అపర పినాసి చక్రవర్తి సార్వ భౌముడు.

నేను లేచి ముందర గదిలోకి వచ్చాను. 'గుడ్‌మార్నింగ్ సార్ ఎంతసేపైంది వచ్చి' అంటూ విష్ చేస్తూ.

'ఇప్పుడే నాయన ఒన్లీ 10 మినిట్స్.' అంటూ కాశీనాధుని పోజు పెడ్తూ.

ఇక మొదలు అయ్యాయండి నా కష్టాలు. మొహం కడుక్కొని వచ్చాను. మా ఆవిడ అందించిన బ్రూక్‌బాండ్ గ్రీన్ లేబుల్ కాఫీ త్రాగాను. కూరలు ఏం తేవాలని అడిగాను.

'నన్నడుగుతారేమిటీ, వాళ్ళేం తింటారో నాకెలా తెలుస్తుంది' అన్నది చిన్నగా.

'అదీ పాయింటే మీరేం కూరలు తింటారని ఎట్లా అడగడం?'

గబగబ ప్యాంటు, షర్టు వేసుకొని బయటకు వెళ్ళాను. ఏ కూరలు ఉంటే అవి తెచ్చి పడేద్దామని. అరగంటలో కూరలు వంకాయలు, బీరకాయలు, దోసకాయలు తెచ్చి పడేసాను. వంటింట్లో మా ఆవిడకి సాయం చేద్దామని బాసిణి కూడ వెళ్ళింది. సారీ బాసిణి అంటే బాస్‌గారి భార్య అని అర్ధం.

'ఏమేవ్ కాస్త కాఫీ ఇవ్వు' అన్నాను ముందర గదిలోంచి

'ఆ వస్తున్నాను' అంది దేవకి. మనసులో మాత్రంఛీఛీ కాఫీ ఎన్ని సార్లు త్రాగుతారు ఈయన! పెట్టించే వాళ్ళుంటే సరి.

కాఫీ తెచ్చిచ్చింది. మా ఆఫీసరుగారు ఆ కబుర్లు, ఈ కబుర్లతో మధ్యాహ్నం ఒంటిగంట వరకు గడిపారు. ఈ లోపులో నిమ్ము, గమ్ములు సారి జిమ్ములు మా ఇంట్లో మా ఆవిడ ముచ్చట పడి కొనుక్కొన్న బొమ్మలను పగల గొట్టారు. కొన్ని జేబుల్లో కుక్కుకున్నారు. వాళ్ళ అవతారం చూడాలి చిన్నసైజు రాక్షసులుగా ఉన్నారు. అక్కడ వున్న కాటుకను మీసాలలాగ పెట్టుకొన్నారు.

'అమ్మ మలేమో అన్నయ్య నా బొమ్మ లాక్కున్నాడే' అన్నాడు జిమ్ము.

'అలాగే ఇచ్చేయమ్మా బాబీ ఏమిటి అల్లరి మీ నాన్నలాగ' అంది దుర్గ.

'పోనీండి పిల్లలు కదా! ఆడుకోనీయండి' అన్నాను నవ్వుతూ పైకి. బొమ్మలు పాడు చేసారనే బాధొక పక్క. మా ఆవిడను ఒరగా చూసాను.

'వాళ్ళను వెళ్ళనీయండి మీ పని చెప్తాను' అన్నట్లు ఉరిమి చూసి చేతిలో ఒకటిని చూపింది. అంతే అయిపోయింది నా బ్రతుకు బస్టాండు అయ్యిందనుకొన్నాను.
నేను మాత్రం మా ఆవిడను చూసి ఆ! అని నాలిక వంకరగా తిప్పాను.
చూస్తాను ఇంకా టైం వుందిగా అంది.
'అన్నయ్యగారూ భోజనాలు చేస్తారా ' అని అడిగింది మా ఆవిడ.
'ఒ దానిదేముంది, అందరం కల్సి కూచుందాం' అన్నాడు.

మా బాసుకు చాలా ఆనందం వేసింది నేను డిన్నరుకు పిల్వటం వలన చచ్చు పడిపోయిన నాలిక రుచులు తెలియకుండా పోయిన ఇంట్లో వంటకాలకు బదులు రుచికరమైన వంట తినొచ్చునని.
'ముందు మీరు తినండి మేం తర్వాత భోంచేస్తాం' అన్నాను.
'ఫర్వాలేదు మీరు కూర్చోండి నేను వదినగారు తర్వాత తింటాం'అంది.
'సర్లే పెట్టి ఏడువు' అన్నాను గొప్పగా.

కంచాలలో వడ్డించింది. కూర వేసింది. అత్తగారిచ్చిన ఆవకాయ వేసింది. చింతకాయ పచ్చడి, కమ్మటి నెయ్యి వేసింది. మా బాసు మాత్రం లొట్టలు వేసుకుంటూ లాగిస్తున్నాడు. నేను మాత్రం నెమ్మదిగా తింటున్నాను.
'అమ్మా సాంబారూ, చారూ' అని నసిగాడు.
'ఏమే సాంబారు తీసుకురా ఎంతసేపు' అన్నాను రెచ్చిపోయి, అది మూడో తప్పని తెలియక.
'తెస్తున్నానండి' అంది కోపంగా. అప్పుడు గుర్తుకు వచ్చింది నేను చేసిన తప్పు. అయిపోయింది నా పని అనుకున్నాను.
సాంబారు గిన్నె తెచ్చి విసురుగా పెట్టి నెట్టింది. ఒక్కసారిగా అది గన్నె ఒలికి మా బాసు మీద, నా మీద పడింది. దాంతో ఆయన నివ్వెర పోయి చూసాడు.

'సారీ అండి మీ మీద పడిందా?' అన్నది ఒక పక్క చిరునవ్వు, కోపం మేళవించి.
'పర్వా లేదమ్మా నీవు కాబట్టి సగమే పోసావు. అదే మా ఆవిడ అయితే మొహాన పోసేది. ఎంతైనా శేషూ యూ ఆర్ లక్కీ'అన్నాడు బాధపడ్తూ.
'ఛీఛీ నామీద కోపం వుంటే నాపై చూపించాలి కాని మా బాసు మీద చూపిస్తావా చూడు నిన్నేం చేస్తానో ' అని కంచం తీసి తలమీద గుమ్మరించాను.
'నా మీద అన్నం పోస్తారా! తలంబ్రాలు పోసినట్లు చూస్తా మీ అంతం చూస్తా' అంది ఉగ్ర రూపం దాలుస్తూ.
'వద్దు వద్దు నన్నేం చెయ్యకు' అంటూ అరుస్తున్న నన్ను ఏమైందండి ఏమండి! ఏమిటా పిచ్చి అరుపులు అని తట్టి లేపింది మా ఆవిడ. కళ్ళు తెరిచిన నాకు నేనెక్కడ ఏ పరిస్థితులలో ఉన్నది అర్థమైంది. ఇదంతా కలేనా అని ఆశ్చర్యపోయాను. మా ఆవిడను అమ్మా అంత కోపంలో చూసిన నాకు వణుకు పుట్టింది.
'ఏంటండి ఏమైంది మీకు?' అంది మళ్ళీ.

తేరుకొని జరిగిందంతా చెప్పాను. ముసి ముసి నవ్వులు నవ్వుకొంటూ టేకిట్ ఈజీ అన్నది. ఈ కథ చదివే వాళ్ళూ, విన్నవాళ్ళూ చాలా టేకిట్ ఈజీ.

## *ADVERTISEMENT DONATIONS*

**INSIDE:** **Full page: $300 per year**
**Half page: $175 per year**
**Quarter page: $100 per year**

**Please call the editor, for cover ads.**

**We can prorate the amount for less than a year ads. Please call for information.**


తెలుగు వారికి ప్రత్యేకంగా
తెలుగులోనే సంప్రదింపులు

**TASNEEM, M.D.,**

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**VIJAYA CORALS**

**CORALS/PINK CORALS,JADES,PEARLS**

***AMERICAN DIAMONDS,RUBIES,SAFFIRES,EMERALDS***
***TURQUOISE,TIGER EYE,HEMATITE,GARNETS***
**CORAL ROSES,JADE LEAVES**
**GRADUATED CULTURED PEARL NECKLACES**
***OTHER COSTUME JEWELRY***

**AT DISCOUNT PRICES**

**CALL VIJAYA**
**BY APPOINTMENT ONLY**
**MAIL ORDERS ACCEPTED**
**(718) 523-4022**